సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ధ్వజారోహణం పూజలు చేస్తున్న అర్చకులు

క్షీరగిరి క్షేత్రంలో వైభవంగా ధ్వజారోహణం

పాలకుర్తి, మార్చి 7: మండల కేంద్రం లోని స్వయంభూ శ్రీసోమేశ్వర లక్ష్మీన ర్సింహస్వామి ఆలయం క్షీరగిరి క్షేత్రంలో జాతర బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారం భమయ్యాయి. మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలను పురస్కరించుకొని ఆలయంలో ధ్వజారోహణంతో స్వామివారి బ్రహ్మోత్స వాలు గురువారం మొదలయ్యాయి. గణ పతిపూజ, పుణ్యాహవచనం, పంచగవ్యం అంకురార్పణ, రుత్విక్‌వరుణ, ధ్వజారో హణ వేదస్వస్తి, మహా శివరాత్రి బ్రహ్మ త్సోవాలను అత్యంత వైభవంగా ప్రారం భించారు. వేద పండితుల మంత్రోచ్చరణ ల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శిం చుకొని పూజలు చేశారు. ఐదు రోజులపా టు కొనసాగే ఈ జాతరకు రాష్ట్రం నలు మూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వచ్చి మొక్కులు చెల్లిస్తారు. పూజల్లో దేవస్థానం ఈవో లక్ష్మీప్రసన్న, ఆలయ అర్చకులు దేవగిరి లక్ష్మన్న, దేవ గిరి రమేశ్‌శర్మ, దేవగిరి అనీల్‌కుమార్, మత్తగజం నాగరాజు పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆల యంలో మహాశివరాత్రి జాతర బ్రహ్మో త్సవాల ఏర్పాట్లను గురువారం రాత్రి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి పరిశీ లించారు. అధికారులకు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఈవోను ఆదేశించారు. అనంతరం దేవస్థానం ఉత్సవ కమిటీ ఆశీర్వచన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.

స్టేషన్ ఘన్‌పూర్ ఏసీపీగా భీమ్‌శర్మ బాధ్యతల స్వీకరణ

ఏసీపీ భీమ్‌శర్మ

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 7: స్టేషన్ ఘన్‌పూర్ ఏసీపీగా ఆర్ భీమ్‌శర్మ గురువారం బాధ్యత లు స్వీకరించారు. ఇక్కడ ఏసీపీ గా పనిచేసిన శ్రీనివాస్‌రావు బ దిలీపై నిజామాబాద్‌కు వెళ్లగా, సిరిసిల్లలో విధులు నిర్వర్తిస్తున్న భీమ్‌శర్మ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఆయన మాట్లాడు తూ పార్లమెంట్ ఎన్నికలు స జావుగా సాగేలా పోలీస్ సిబ్బం ది పని చేయాలని, ఇందుకు ప్రజలు సహకారం అందించా లని కోరారు.

ఫారం నం. URC-2

చట్టంలోని చాప్టర్ XXI లో పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించి నోటీసు ఇస్తూ ప్రకటన [కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 374 (b) మరియు కంపెనీస్ (ఆథరైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014లోని రూల్ 4(1) కు అనుగుణంగా]

1. కంపెనీల చట్టం, 2013 (చట్టం)లోని సెక్షన్ 366లో సబ్-సెక్షన్ (2) ననుసరించి CRC వద్ద రిజిస్ట్రార్‌కి, **మాంగళ్య షాపింగ్ మాల్ అనే భాగస్వామ్య సంస్థ**, కంపెనీ లిమిటెడ్ బై షేర్స్‌గా కంపెనీల చట్టం, 2013లోని చాప్టర్ XXIలో పార్ట్-I క్రింద రిజిస్టర్ కావచ్చునని, దరఖాస్తు చేసేందుకు ప్రతిపాదించబడినదని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
2. ప్రతిపాదించబడిన కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు దిగువ విధంగా ఉన్నవి :
a. అన్ని రకాల అప్పరెల్స్, డ్రెస్‌లు, క్లాత్స్, ఔట్‌ఫిట్స్, గార్మెంట్స్, ఫ్యాబ్రిక్స్, టెక్స్‌టైల్స్, యార్న్, ఫైబర్స్, గార్మెంట్స్ కవరింగ్స్, హోసరీ & సిల్క్ వంటి వాటిలో క్రయ, విక్రయం, దిగుమతి, మర్చండైజర్స్, ట్రేడర్స్, కోఆర్డినేటర్స్, డిస్ట్రిబ్యూటర్స్ మరియు/లేదా ఇతరత్రా వ్యాపారం లేదా అన్ని రకాల మరియు విధముల మరియు అన్ని ఫైబర్స్, సింథటిక్ ఆర్టిఫిషియల్ & నేచురల్ ఫైబర్స్, నైలాన్, రేయన్, జూట్ మరియు ఏదైన ఇతర ఫైబర్స్ లేదా ఫైబర్ రకపు మెటీరియల్స్ టెక్స్‌టైల్స్ సబ్‌స్టెన్స్ సంబంధ ఉత్పత్తులు, ఉప- ఉత్పత్తులు మరియు సబ్‌స్టిట్యూట్స్ పైవన్నీ లేదా వాటిలో ఏదైనా దానికోసం మరియు అన్ని ఇతర ఉత్పత్తులు మరియు ప్యాషన్ & లైఫ్ స్టైల్ ఉత్పత్తులు మరియు యాక్సరీస్ యొక్క వర్తకవ్యాపారం నిర్వహించుట.
3. ప్రతిపాదించబడిన కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమొరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీని ఇం. నం. 1-8-609/1,2,3, కెబిఆర్ శాంతా ప్లాజా, నక్కలగుట్ట, హనుమకొండ, వరంగల్ - 506001 వద్దగల కార్యాలయంలో తనిఖీ చేసుకోవచ్చును.
4. ఈ దరఖాస్తుకు అభ్యంతరం తెలిపే ఎవరైనా తమ అభ్యంతరాన్ని వ్రాతపూర్వకంగా **రిజిస్ట్రార్, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (IICA), ప్లాట్ నం.** 6,7,8, **సెక్టార్** 5, **IMT మానేసర్, జిల్లా గుర్గావ్ (హర్యానా), పిన్‌కోడ్** -122050 వారికి, దాని నమోదిత కార్యాలయం వద్ద కంపెనీకి ఒక కాపీతో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి ఇరవై ఒక్క రోజులలోగా తెలుపవచ్చును.

మాంగళ్య షాపింగ్ మాల్ (భాగస్వామ్య సంస్థ) తరపున

సం/- నమశివాయ కాసం భాగస్వామి	సం/- శివ ప్రసాద్ కాసం భాగస్వామి	సం/- పుల్లూరు స్రవంతి భాగస్వామి	సం/- కాసం వాసంతి భాగస్వామి	సం/- కాసం కేదరినాథ్ భాగస్వామి	సం/- కాసం కల్పన భాగస్వామి
సం/- కాసం ధనలక్ష్మి భాగస్వామి	సం/- కాసం మల్లిభార్జున్ భాగస్వామి	సం/- పుల్లూరు అరుణ్ భాగస్వామి	సం/- కాసం చిత్ర భాగస్వామి	సం/- పుల్లూరు విజయలక్ష్మి భాగస్వామి	సం/- కాసం సాయికృష్ణ భాగస్వామి

తేది: 08-03-2024
ప్రదేశం: వరంగల్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు 2 వేలకు 1గజం భూమి, యాదగిరిగుట్ట దగ్గర @ ఆలేరు, జీడికల్లు రామాలయ, ప్రసిద్ధ శివాలయం దగ్గర్లో, స్పాట్ రిజి. 100% వాస్తు. Cont: 9030769178.
NTW-323021

HMDA & RERA PLOTS

★3-5 సంవత్సరాలలో Future City భువనగిరిలో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456.
NT-320386

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802

CHANGE OF NAME

★I, KANDULA NIRMALA, R/o. 1-107/1, Shivanagar, Narsampet Mandal, Warangal-506 132, T.S. Changed My Name as EDUNURI NIRMALA, W/o. Edunuri Sravan Kumar.
NT-319477

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

సిద్ధేశ్వరుడికి ఘనంగా రుద్రహోమం

- పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు
- నేడు మహాశివరాత్రికి ఏర్పాట్లు పూర్తి

సిద్ధేశ్వరస్వామికి రుద్రహోమం నిర్వహిస్తున్న అర్చకులు

బచ్చన్నపేట, మార్చి 7: మండలంలోని కొడవ టూరు సిద్ధేశ్వరస్వామి ఆలయంలో గురువారం రుద్ర హోమం ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండోరోజు ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 8 నుంచి 10 గంటల వరకు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, బిల్వార్చన, మంగళవారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసా దవినియోగం, రుద్రహోమం, రాత్రి 7 నుంచి 9:30 గంటల వరకు శతరుద్రాభిషేకం, మంగళహారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదవినియోగం వంటి పూజా కార్యక్రమాలు జరిపారు. ఈవో చిందం వంశీ ఆధ్వ ర్యంలో ఉత్సవ ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రధాన పూజారి ఓంనమఃశివాయ, అర్చకులు సదాశివుడు, మహాశివుడు ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం మహాశివరాత్రిని పురస్కరించుకొని ఉపవాస దీక్షలకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల లైట్లతో అలంకరించారు. పరిసరాలను తీర్చి దిద్దుతున్నారు. భక్తులు కొండపైన కోనేరులో స్నానాలు ఆచరించి స్వయంభూ సిద్ధేశ్వరస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నీల శైలజారమేశ్, గ్రామ నాయకులు గంగం బుచ్చిరెడ్డి, మల్లం శ్రీను, చిరంజీవి, లక్ష్మయ్య, సిబ్బం ది చల్లా రాజేందర్‌రెడ్డి, మధు, భానుప్రకాశ్‌రెడ్డి, లక్ష్మీ కాంత్‌రెడ్డి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ చైర్మన్‌గా కృష్ణ ప్రమాణ స్వీకారం

సిద్ధేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా కేశిరెడ్డిపల్లికి చెందిన గాలి కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆల య ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీసీ అ ధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు. అనంతరం సభ్యు లు గుంటిపల్లి హరినాథ్, ఆలేటి సిద్ధిరాములు, జంగిటి కల్యాణి, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, భైరగోని కనుకయ్యగౌడ్, సానిక రాజు, నీల మధు, వల్లాల సత్యం, ఈర్ల శివరా ములు, పోచంపల్లి శ్రీను, ఆరేళ్ల భాస్క ర్, నూకల భూపాల్‌రెడ్డితో ఈవో వంశీ ప్రమాణం చేయించారు. కార్యక్రమం లో కొమురవెల్లి దేవస్థాన కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, ఎంపీటీసీలు మసూద్, పు ష్ప బాలకిషన్, రాధాఎల్లయ్య, నాయ కులు కొండల్‌రెడ్డి, బాల్‌రెడ్డి, మహిపా ల్‌రెడ్డి, జ్యోతీ భాస్కర్, ఎల్లయ్య, రమే శ్, శ్రీనివాస్, నరేశ్, లక్ష్మయ్య, రవీందర్‌రెడ్డి, వెంకట్ గౌడ్, శివరాజ్‌యాదవ్, మధన్‌కుమార్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలి: సీఐ

సిద్ధేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరిగే లా పోలీసులు, ఎన్‌సీసీ అభ్యర్థులు, అధికారులు కృషి చేయాలని నర్మెట సీఐ సాయిరమణ సూచించారు. గు రువారం సాయంత్రం ఉత్సవాల ఏర్పాట్లు, శివ కల్యా ణం, అగ్నిగుండాలు జరిగే ప్రదేశాలను పరిశీలించి మా ట్లాడారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సైలు కంకల సతీశ్, మోదుగు భరత్, కానిస్టేబుళ్లు, ఎన్‌సీసీ అభ్యర్థులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

- 8వ రోజు 97.63 శాతం హాజరు
- సెకండియర్ 36, ఒకేషనల్‌లో 49 మంది విద్యార్థుల గైర్హాజరు

జనగామ చౌరస్తా, మార్చి 7 : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. 8వ రోజు 18 పరీక్షా కేంద్రాల్లో సెకండియర్ విద్యార్థులకు మ్యాథ్స్ పేపర్-2 బీ, జువాలజీ, హిస్టరీ పరీక్షలు నిర్వహించారు. జనరల్ విభాగం విద్యార్థులు మొత్తం 2,480 మంది హాజరుకావాల్సి ఉండగా 2,444 మంది మాత్రమే పరీక్ష రాయగా, 36 మంది గైర్హాజర్ అయ్యారు. ఒకేషనల్ విభాగంలో 1,108 మంది విద్యార్థులకు 1,059 మంది హాజరయ్యారు. 49 మంది గైర్హా జర్ అయ్యారు. మొత్తం 97.63 శాతం హాజరు నమోదైంది. స్టేషన్ ఘన్ పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, మాడల్ కళాశాలలో కేంద్రాలను డీఐఈవో బైరి శ్రీనివాస్, దేవరుప్పుల, కొడకండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలను డీఈసీ మెంబర్లు పరిశీలించారు. నర్మెట ప్రభుత్వ జూనియర్ కళాశాల, జనగామ ప్రెస్టన్, శ్రీగాయత్రి జూనియర్ కళాశాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం సభ్యులు తనిఖీ చేశారు.

సాయిబాబా విడుదలపై హర్షం

దేవరుప్పుల, మార్చి 7: ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబాతోపాటు ఆరుగురిని ముంబై హైకోర్టు నిర్దోషులుగా ప్రక టించి విడుదల చేయడం హర్షణీయమని ఉస్మానియా జేఏసీ వ్యవస్థా పక సభ్యుడు ఇప్ప పృథ్వీరెడ్డి తెలిపారు. పౌరహక్కులు, ప్రజాసంఘాల నాయకులు, మేధావులు, జర్నలిస్టుల నోర్లు మూయించడానికి బీజేపీ ప్రభుత్వం నల్ల చట్టాలను ప్రయోగించి జైలు పాలు చేస్తుందన్నారు. న్యాయం గెలిచి వీరంతా విడుదల కావడం సంతోషంగా ఉందన్నారు.



ఎమ్మెల్యే శ్రీహరికి పుష్పగుచ్ఛం అందిస్తున్న శ్రీధర్‌రావు, రైతులు

ఎమ్మెల్యే కడియంను కలిసిన ఫత్తేపూర్ రైతులు

చిల్పూరు, మార్చి 7: స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హనుమకొండలోని ఆయన నివాసంలో గురువారం చిల్పూరు ఆలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఫత్తేపూర్ గ్రామ రైతులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఫత్తేపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని భట్టువా నితండా, బోడ బండతండా, కూనిగుట్ట తండా, యాపల్‌బోడ్ తండా, మల్కాపూర్ (పల్లె) కొత్తకుంట, భుడుగుకుంట, తూమ్‌కుంట, హను మాన్‌జాల్ ఆయకట్టు కింద రైతులు 900ఎకరాలు సాగు చేస్తున్నారు. మల్లన్న గండి రిజర్వాయర్ కింద ఉన్న పైపులైన్ ద్వారా సాగునీటిని అందించాలని కోరుతూ ఈ సందర్భంగా కడియంకు వినతిపత్రం అంద జేశారు. సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపార న్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ భూక్యా స్వామినాయక్, ఫత్తే పూర్ మాజీ సర్పంచ్ బానోత్ రూప్లానాయక్, బానోత్ భిక్షపతి, బత్తు రెడ్డి, లక్పతి, శ్రీను, సుమన్, జూమ్లా, వెంకన్న, రామోజీ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

రఘునాథపల్లి : మండలంలోని ఖిలాషాపురంలో యామంకి రాధిక మృతిచెందగా, గురువారం ఆమె మృతదేహం వద్ద స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు బొల్లం అజయ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు మారుజోడు రాంబాబు, జిట్టే వీరస్వామి, మూడు తిరుపతి, నక్క సుదర్శన్ ఉన్నారు.

స్వామి వారి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

వైభవంగా రామలింగేశ్వరస్వామి కల్యాణం

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 7: మహాశివరాత్రి సందర్భంగా మండల కేంద్రంలోని మర్రిచెట్టు స్వయంభూ రామలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం కనులపండువగా జరిగింది. జోస్యం నాగరాజుశర్మ కల్యాణం నిర్వహిం చారు. 8న(నేడు) మహాశివరాత్రి ఉత్సవాలు ఉంటాయని, సాయంత్రం నిర్వహించే ఉత్సవ విగ్రహాల ఊరేగింపులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఎంపీటీసీ గన్ను నర్సింహులు, మహంకాళీ రవీందర్, మహంకాళీ విజయ్‌కుమార్, కల్యాణ మండపం వేయించగా, చింత కుంట్ల రజితాజగన్‌రెడ్డి అన్నదానం ఏర్పాటు చేశారు. గన్ను శ్రీనివాస్, పులి రమేశ్, గౌరిశెట్టి శ్రీనివాస్, గన్ను రమేశ్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, పులి అయోధ్య, భారతి, మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్, బెలిదె వెంకన్న, బొల్లు లక్ష్మి దాతల సహకారంతో వేడుకలు నిర్వహిస్తున్నట్లు రామలింగం శర్మ తెలిపారు.

వీరన్నగుట్టలో లక్ష్మీగణపతి హోమం

లింగాలఘనపురం : వీరన్నగుట్టలో గురువారం లక్ష్మీగణపతి హోమం ఘనంగా నిర్వహించారు. అర్చకులు ఉమాశర్మ, రాకేశ్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన హోమంలో 15మంది దంపతులు పాల్గొన్నారు. వీరభద్ర స్వామి ఉత్సవ విగ్రహాలకు ధాన్యాదివాసం, పుష్పాదివాసం, అన్నాది వాసం, సేవాదివాసం పూజలు నిర్వహించారు. అనంతరం నవగ్రహాల పూజ, సత్యనారాయణ వ్రతాలు జరిపించారు. కార్యక్రమంలో కవిత, వెంకటేశ్, సత్తయ్య, వీరన్న, కేలబ్, సాయిమల్లయ్య, ఐలయ్య, లక్ష్మీనా రాయణ, శ్రీశైలం పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

దేవరుప్పుల: మండల కేంద్రలోని భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో శుక్రవారం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేసినట్లు ఆలయ అర్చకుడు పెద్దాపురం వెంకటేశ్వరశర్మ గురు వారం తెలిపారు. శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి అభిషేకాలు, అర్చనలు, పూజా కార్యక్రమాలు ఉంటాయని, రాత్రి లింగోద్భవ వేళ ప్రత్యేక అభిషేకం నిర్వహిస్తామన్నారు. భక్తులు పూజాద్రవ్యాలతో శివా ర్చనలో పాల్గొనాలని కోరారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలు

తరిగొప్పుల, మార్చి 7: మద్యం తాగి వాహనం నడుపుతూ తనిఖీల్లో పట్టుబడిన ఓ వ్యక్తికి న్యాయమూర్తి రెండ్రోజుల జైలు శిక్షతోపాటు రూ.2వేల జరిమానా విధించినట్లు ఎస్సై అయ్యల శ్వేత గురువారం తెలి పారు. మండల కేంద్ర శివారు జగ్గయ్యపేట గ్రామానికి చెందిన గొలు సుల రాజయ్య గత నెల 18న డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. అతడిని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరుచగా న్యాయమూర్తి వెంకట్‌నర్సయ్య రెండ్రోజుల జైలు శిక్ష, జరిమానా విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

211 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ పట్టివేత

జనగామ చౌరస్తా, మార్చి 7: జనగామ నుంచి అక్రమంగా తరలిస్తున్న 211 క్వింటాళ్ల పీడీఎస్ రైస్‌ను గురువారం వరంగల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు పట్టుకున్నారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అడిషనల్ ఎస్పీ బాలకోటి ఆదేశాల మేరకు సీఐ రాకేశ్, తహసీ ల్దార్ లక్ష్మణ్ బృందం పక్కా సమాచారంతో రూ.5,48,600 విలువ గల పీడీఎస్ రైస్‌తోపాటు రూ.15లక్షల విలువైన లారీ (ఏపీ 16 టీవై 1688)ని సీజ్ చేసి జనగామ డీటీసీఎస్‌కు అప్పగించినట్లు తెలిపారు. పీడీఎస్ అక్రమ దందా నిర్వహిస్తున్న అయిత శ్రీకాంత్, బుగిలయ్యతో పాటు లారీ డ్రైవర్ బానోత్ బాల్యపై 6ఏ, క్రిమినల్ కేసు నమోదు చేసి నట్లు విజిలెన్స్ పోలీసులు తెలిపారు.

ప్రజల పక్షాన పోరాడుదాం

- ఆరు గ్యారెంటీలు అందని ద్రాక్షే
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

సమావేశంలో మాట్లాడుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవరుప్పుల, మార్చి 7: కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెం టీలు అందని ద్రాక్షే అని, ప్రతిపక్షంగా ప్రజల పక్షాన పోరాడి అర్హులందరికీ అందేలా కృషి చేద్దామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. గురు వారం మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్‌లో బీఆ ర్ఎస్ మండల క్రియాశీలక నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందించి, అభివృద్ధి చేసినా, కాంగ్రెస్ తన సోషల్ మీడియా ద్వారా లేనివి ఉన్నట్టు అభూత కల్పనను భూతద్దంతో చూపిస్తూ ప్రజ లను మభ్యపెట్టి ఓట్లు దండుకున్నారని ఆరోపించారు. దేవరుప్పులలో పదేళ్లుగా లేని సాగునీటి కరువు నేడు కనిపిస్తున్నదన్నారు. వేసవిలో వాగులోని చెక్‌డ్యాంలు అలుగులు పోయించామని, చెరువులు నింపామని, రైతులపై ఆ చిత్తశుద్ధి నేటి నాయకుల్లో కనిపించడంలేద న్నారు. మండల వ్యాప్తంగా వరి చేన్లు ఎండుతుండగా పశువులను మేపుతున్నారని, బోరుబండ్లకు పదేళ్ల అనం తరం గిరాకీ పెరిగిందన్నారు. ఏదేమైనా ప్రజలు బీఆర్ ఎస్ పార్టీని ప్రతిపక్షంగా కూర్చోబెట్టారని, ఈ పాత్రలో మనం ప్రజల పక్షాన నిలిచి పోరాడుదామని తెలిపారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అర్హులకు అందని ద్రాక్షగా మారాయని, సవాలక్ష కారణాలు చూపి దరఖాస్తును రిజెక్ట్ చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల హామీల అమలును ఎన్నికల కోడ్ చూపి ఆపే ప్రయత్నం చేస్తు న్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రణాళికాప్రకారం పని చేసి అన్ని వర్గాల సంక్షేమాన్ని కాంక్షించి పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించిందన్నారు. ప్రజల ఆదాయాన్ని పెంచిందని, రైతులను ధనవంతులను చేసిందన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువకాలం నిలువదన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడుదాం

మార్పు కోరిన ప్రజలకు కొద్ది రోజుల్లోనే పెనుమార్పు కనిస్తుందని, కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపిం చేందుకు కృషిచేద్దామని మాజీ మంత్రి ఎర్రబెల్లి అన్నారు. తాను కార్యకర్తలకు అండగా ఉంటానని, వారి పక్షాన పోరాటం చేస్తానన్నారు. కార్యక్రమంలో జీసీసీ మాజీ చైర్మన్ ధరావత్ గాంధీనాయక్, ఎంపీపీ బస్వ సా విత్రి, పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మండల నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, ఈదునూరి నర్సింహారెడ్డి, బస్వ మల్లేశ్, బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్, ఏ ల సుందర్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ అనంతోజు కృష్ణమూర్తి, యూత్ మండల అధ్యక్షుడు నవీన్‌నాయక్, నెల్లుట్ల రత్నాకర్‌రావు, కొల్లూరు సోమయ్య, హనుమంతు, కుతాటి నర్సింహులు, వెంకన్న, అర్జున్ పాల్గొన్నారు.

సాయం చేసే మనసు 'కోమటిరెడ్డి'లది

- సుశీలమ్మ అనాథ ఆశ్రమాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క

మాట్లాడుతున్న మంత్రి సీతక్క

జనగామ రూరల్, మార్చి7: పేద లకు సాయం చేసే మనసున్న కుటుం బం కోమటిరెడ్డి కుటుంబమని పంచా యతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క అన్నా రు. గురువారం జనగామ మండలం శామీర్ పేట గ్రామంలోని కోమటిరెడ్డి సుశీలమ్మ అనా థ ఆశ్రమాన్ని 3.20ఎకరాల్లో సుమారు రూ.15కోట్లతో నిర్మించగా, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపా ల్‌రెడ్డి, మామిడాల యశస్వినీరెడ్డి, రామచం ద్రూనాయక్, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, ఫౌం డేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మితో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. అనంతరం ఆశ్రమం లో సుశీలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లా డారు. అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రుద్రమదేవి మహిళా సొసైటీ సీఈవో కవిత, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, కోమ టిరెడ్డి కుటుంబ సభ్యుడు మోహన్‌రెడ్డి, ఎంపీపీ మేకల కళింగరాజు, మున్సిపల్ మాజీ చైర్మన్లు వేమళ్ల సత్యనారాయణరెడ్డి, ఎర్రమల్ల సుధాకర్, కంచె రాములు, నాయకులు శివ రాజ్ యాదవ్, ఇందిర, శ్రీనివాస్‌రెడ్డి, ప్రేమ లతారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

మంత్రి కొండా సురేఖ క్షమాపణ చెప్పాలి

- ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవా